విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

బలివేలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-ముసునూరు: మండలంలోని బలివే గ్రామంలో 12 క్వింటాళ్లు అక్రమ రేషన్ బియ్యం పటివేత. వివరాలలోకి వెళ్లగా బలివే గ్రామంలోని దాసి సుమన్ తమ తోటలోని షేడ్డు వద్ద 12 క్వింటాళ్లు నిల్వ వుండగా,గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేర విజలెన్సు అధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు డి.టి వెంకటేశ్వరరావు తెలిపారు.

ఇంటి పన్ను వసూలు స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు వసూలు చేసే క్రమంలో బుధవారం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కె.వి గిరిధర్ ఇంటి పన్ను వసూళ్లలో సిబ్బందితోపాటు ఆయన కూడా ఇంటింటికి బకాయిదారుల వద్దకు వెళ్లి ఇంటి పన్ను వసూలు చేశారు. ఇప్పటివరకు 60 శాతం ఇంటి పన్ను వసూలు చేశామని కార్యదర్శి తెలిపారు. ఈ నెల ఆఖరికి నూరు శాతం వసూలు చేస్తామన్నారు.

సుఖ సంతోషాలకు ప్రతీక హోలీ

విశాలాంధ్ర-టి నరసాపురం: మానవ జీవితంలో సుఖ సంతోషాలకు ప్రతీకగా జరపు కొనే పండుగ హోలీ అని విజన్ యూపీ స్కూల్ కరస్పాండెంట్ పురం శ్రీనివాస్ అన్నారు. స్థానిక విజన్ యు.పి స్కూల్ లో కరస్పాండెంట్ పురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో హోలీ పండుగ బుధవారం ఘనంగా నిర్వహించారు. విజయలక్ష్మి, వరలక్ష్మి, మహాలక్ష్మి,అరుణ, పుష్పావతి, ఎస్తేరు రాణి పాల్గొన్నారు.

భూదేవిపేటలో పంచాయతన శివలింగం ప్రతిష్ట

విశాలాంధ్ర-వేలేరుపాడు: మండలంలోని భూదేవిపేటలో శుక్రవారం పంచాయతన శివలింగం ప్రతిష్ట నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ బుధవారం తెలియజేశారు. అనంతరం అన్న సమారాధన ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి ప్రతిష్టకు పాల్గొనాలని ఆలయ ధర్మకర్తలు తుమ్మూరి నాగమణి, తుమ్మూరి మణికంఠ విజ్ఞప్తి చేశారు.

విలువైనది భారత రాజ్యాంగం

విశాలాంధ్ర-భీమవరం టౌన్: భారత రాజ్యాంగం చాలా విలువైందని ఆ రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరు పని చేయాలని, అలాగే ప్రజల గౌరవించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసరావు అన్నారు. బుధ వారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఇంటింటి రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని కలుసుకుని రాజ్యాంగ పుస్తకాన్ని అంద జేశారు ఇంటి రాజ్యాంగ పరిరక్షణ కమిటీ కన్వీనర్ దొడ్డిపట్ల గంగాధర్ రావు, దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్, మరపట్ల ప్రసాద్ ఏ ఆనందకుమార్ పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన గిరిబాబు

విశాలాంధ్ర- జంగారెడ్డి గూడెం: ఏలూరు జిల్లా వైసీపీ యూత్ ప్రెసిడెంట్‌గా జంగారెడ్డిగూడేనికి చెందిన పడమటి గిరిబాబు గౌడ్‌ను ఇటీవల పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావులను బుధవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీ,ఎమ్మెల్యేలను కలిసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ లు నేకూరి కిషోర్, ఉగ్గం ప్రసాద్, గంజి వినోద్, తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో పురోగమించాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి: మహిళలు అన్ని రంగాల్లో పురోగమించాలని ఏ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ స్కూల్ కరస్పాండెంట్ బొర్రా చలమయ్య పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ముదినేపల్లి ఏ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఏడుగురు మహిళలను మెమెంటోలు శాలువాలతో సత్కరించారు. గుడివాడ ఏరియా ఆసుపత్రి అసిస్టెంట్ సివిల్ సర్జన్ చింతపల్లి సుగుణావతి, గుడ్లవల్లేరు డిప్యూటీ తాహసిల్దార్ బి కనకదుర్గ, ముదినేపల్లి ఎస్ బి ఐ మేనేజర్ పి వినీత , గౌతమి రామ శరణ్య, సుధాకుమారి, నాగలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయిని కృష్ణకుమారిలను ఘనంగా సత్కరించారు. సమాజంలో స్త్రీ పాత్ర పై పలువురు వక్తలు మాట్లాడారు. సైన్స్ ఫెయిర్ విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కవురు శ్రీనివాస్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటుతో కౌరు శ్రీనివాస్‌ని గెలిపించి వైసిపి సత్తా చాటాలని ఉభయ గోదావరి జిల్లాల వైసిపి సమన్వయకర్తలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మిధున్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆలపాటి జంగాభవాని కళ్యాణ మండపంలో చింతలపూడి పోలవరం నియోజకవర్గం ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఎమ్మెల్యే లు ఉన్నమట్ల ఎలీజా, తెల్లం బాలరాజుల అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, వైసీపీ జిల్లా అధ్యక్షులు ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి పోలవరం నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల ప్రదర్శన

విశాలాంధ్ర-కుక్కునూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కుకునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలు బుధవారం కుక్కునూరులో భారీ ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ కార్యాలయం నుంచి బయలుదేరిన ప్రదర్శన ఎంపీడీఓ కార్యాలయం, ఫారెస్ట్ ఆఫీసు, పోలీస్ స్టేషన్, యూనియన్ బ్యాంకు మీదుగా సభా వేదిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగాన జాతీయ మహిళా సమాఖ్య నాయకురాలు అక్కినేని వనజ, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు కొండేటి బేబి,వరకా శ్యామల,వరసా లక్ష్మీ,సోడె వెంకమ్మ, కొన్నె జయశ్రీ,వరసా రోజా సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి,కొన్నె లక్ష్మయ్య,అయితా సురేష్, కూరాకుల బాబురావు, వరసా పాపారావు సోడె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పేరుతో అన్యాయం చేయొద్దు: కోనాల

విశాలాంధ్ర-భీమవరం: గరగపర్రు రోడ్డు పక్కన సుమారు 80 సంవత్సరాలకు పైబడి నివాసముంటున్న 75 కుటుంబాలను రోడ్డు విస్తరణ పేరుతో అన్యాయం చేయెద్దని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్సీ చైర్మన్ కొయ్యే మోషేనురాజుకు లంకపేట బాధితులతో కలసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ 2003లో ఆనాటి సబ్ కలెక్టర్ ఎం.టి.కృష్ణబాబు లంకపేట పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్ళు కట్టించారని పేర్కొన్నారు. ఇప్పుడు రోడ్డు విస్తరణ పేరుతో పేదల గృహాలను తొలగించడం సబబు కాదన్నారు. రోడ్డు విస్తరణ రెండు వైపులా చేసి ఏ మేరకు రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుందో ఆమేరకు తొలగించి మిగిలిన గృహాలు కొనసాగించాలని కోరారు. దీనిపై మోషేనురాజు మాట్లాడుతూ అధికారుతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఇళ్ల తొలగించవలసి వస్తే బాధితులకు వేరే చోట ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు

ఎం.సీతారాం ప్రసాద్, బాధితులు పత్తి శంకర్, యడ్ల పుష్పావతి, మైనం చంద్రకళ, జ్యోతి, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

వంక నాగమణికి సత్కారం

విశాలాంధ్ర-తణుకు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం తణుకులో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా ఉద్యమ నాయకురాలు వంక నాగమణిని ఘనంగా సత్కరించారు. మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, జిల్లా ఉపాధ్యక్షురాలు సావారపు దేవీ, తణుకు ఏరియా నాయకులు పసుపులేటి దానమ్మ, పిండి సత్యవతి,మేకా వెంకటలక్ష్మి,కవల కృష్ణవేణి తదితరులు నాగమణిని దుశ్శాలువ, పుష్పమాలతో సత్కరించారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ నేత మాడుగుల మృతి

విశాలాంధ్ర -భీమవరం: సీనియర్ కమ్యూనిస్టు నేత, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు మాడుగుల తాతారావు బుధవారం మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. భీమవరం మున్సిపల్ కార్మికోద్యమ చరిత్రలో ఆయన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం. ది భీమవరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్థాపనలోను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బలోపేతం చేయడంలోను ఆయన తుది శ్వాస వరకు పనిచేశారు. మాడుగుల తాతారావు మృతి వార్త తెలిసిన వెంటనే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు నెక్కంటి సుబ్బారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిలారి మల్లేశ్వరరావు, నాయకులు తాడికొండ శ్రీను, నీలాపు సాయి తదితరులు మాడుగుల నివాసానికి వెళ్లి ఆయన పార్ధీవ దేహానికి యూనియన్ జెండా కప్పి నివాళులర్పించారు. నీలాపు శ్రీను, బి.శివ, ఎం.మహేష్, ఎల్లా రాము, ధనాల వెంకట రమణ, కరపాటి సత్యవతి, బి.సత్యనారాయణ, మేరీ తదితరులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు, సిపిఐ, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బంధు మిత్రులు పాల్గొన్నారు.

యవతలో రాజకీయ మార్పు రావాలి

విశాలాంధ్ర-వీరవాసరం: కుల, మత, రాజకీయ పార్టీ, ప్రాంతాలకు అతీతంగా, రాజకీయ మార్పు జరగాలని జనసేన నాయకులు గుండా బాబు తెలిపారు. అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో పాలకొల్లుకు చెందిన అడబాల దుర్గాప్రసాద్ ఓటర్లను చైతన్య పరిచే విధంగా ఓటర్ల చైతన్య పాదయాత్రను బుధవారం పాలకొల్లులో ప్రారంభించి వీరవాసరం చేరుకున్నారు. పాదయాత్రకు వీరవాసరంలో యువకులు, పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ పాదయాత్ర భీమవరం, గుడివాడ మీదుగా 13వ తేదీ సాయంత్రానికి మచిలీపట్నం చేరుకుంటుందని, 14న జనసేన ఆవిర్భావ సభలో పాల్గొంటారన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేయాలని పోలవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. వేలేరుపాడు మండలం కన్నయ్య గుట్టలో మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు 21 తాటాకిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయని, 21 ఇళ్లల్లో 27 కుటుంబాల వారు జీవిస్తున్నారని, ఇళ్ళు కాలిపోయి కట్టు బట్టలతో నిరాశ్రయులైన వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంటా వీర్రాజు, యేసు, పెద్దిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

ఎన్‌టీయూ అధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కాళ్ళ: మహిళా దినోత్సవాన్ని ఎస్‌టీయూ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎస్.టి.యూ నాయకులు సాయి వర్మ, జనార్ధన్, జానకి రామరాజు, గణేష్, పాపారావు, దావీదు, మోహన్, సుబ్రహ్మణ్యం, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



విశాలాంధ్ర-ఏలూరు: మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలను సాధించుకునేందుకు పోరాటాలు నిర్వహించాలని మాజీ న్యాయమూర్తి అడబాల లక్ష్మి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ)ఆధ్వర్యంలో స్ఫూర్తి భవన్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో నగర కోశాధికారి మావూరి విజయ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ న్యాయమూర్తి అడబాల లక్ష్మి మహిళా ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవాలు కేవలం ప్రభుత్వ శాఖల్లో, కాలేజీలలో జరుగుతున్నాయి తప్ప, వాస్తవానికి మహిళా దినోత్సవం ఒకటుందని తెలియని మహిళలు మనదేశంలో ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కులను సాధించుకోవడానికి మహిళలు మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య జిల్లా ఇంచార్జ్ ఉప్పులూరి హేమ శంకర్, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ నగర కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి ఇందిర ప్రసంగించారు. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ నగర సమితి సభ్యులు కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మి, భవానీ, రాజమణి, గొర్లి స్వాతి,మన్నవ లక్ష్మి,సౌబాగ్య,మన్నవ యామిని, సుమలత, రోహిణి, తెర్లాపు శ్రీను, కొండేటి రాంబాబు, భజంత్రీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం: మహిళలు అన్ని రంగాలలో మరింత విజయం సాధించి ముందుకు సాగాలని, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మహిళలు అందరికీ శుభా కాంక్షలు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ భీమవరం, ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ కె ఆర్ పుర విద్యార్థిని సొంతంగా సాఫ్ట్వేర్ సంస్థ స్థాపించి సుమారు 500 మందికి ఉపాధి కల్పిస్తున్న మోహన్ వంశీకి సేవా కార్యక్రమాల్లో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మెడిసిన్ మొదటి సంవత్సరం చదువుతున్న అంబుల వైష్ణవి, కబడ్డీ జాతీయ క్రీడాకారిణి వంగా సుమలత, వైద్యరంగంలో కరోనా సమయంలో కూడా మహిళలకు సేవలు అందించినా ఆకివీడుకు చెందిన డాక్టర్ బి కవిత, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని జాతీయస్థాయి బాస్కెట్బాల్ క్రీడాకారిణి ఒకా సాత్విక, ప్లేస్మెంట్స్ లో హైయెస్ట్ ప్యాకేజీ ఉద్యోగం సాధించిన పులపర్తి ఝాన్సీ లను జిల్లా కలెక్టరు ఘనంగా సత్కరించి అభినందించారు. కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు, లైన్స్ క్లబ్ ఆఫ్ భీమవరం అధ్యక్షులు నందమూరి రాజేష్, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ లక్ష్మి, డాక్టర్ భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

> **ఒరిజినల్ పాసుపోర్టు పోయినది**
>
> కొంబత్తుల వెంకట విక్రమాధిత్యుడు, S/o. కొంబత్తుల శివకృష్ణ, డో.నెం:3-57రు, తాడి వారి పేట, దొడ్డిపట్ల (గ్రా), యలమంచిలి (మం), ప॥గో॥జిల్లా.,
>
> నేను భీమవరం టూ టౌనులోని వినాయక హాస్పిటల్లో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేయుచున్నాను. ది.20-02-2023వ తేదీన నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు నెం:S9277878ను కవరులో పెట్టు కుని జిరాక్స్ తీయునిమిత్తం వినాయక హాస్పిటల్ నుండి జువ్వలపాలెం రోడ్డులోని పద్మప్రియకలర్ ల్యాబ్ వద్దకు వెళ్తుండగా మార్గమధ్యంలో నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టును పోగొట్టుకున్నాను. మార్గ మధ్యంలో ఎంత వెదికినా నా యొక్క ఒరిజినల్ పాసు పోర్టు దొరకలేదు. నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు దొరికిన వారు క్రింద అడ్రసులో అందచేయ ప్రార్థన.
>
> కొంబత్తుల వెంకట విక్రమాధిత్యుడు, S/o. కొంబత్తుల శివకృష్ణ, డో.నెం:3-57రు, తాడి వారి పేట, దొడ్డిపట్ల (గ్రా), యలమంచిలి (మం), ప॥గో॥జిల్లా.,

ఏలూరు: మహిళలు అన్ని రంగాలలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో 50 శాతానికిపైగా పనిలో భాగస్వాములైతే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా రూపొందుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి, జిల్లా ఎస్సీడీ ప్రాజెక్ట్ అధికారి డా. సిహెచ్. మానస, జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి నాగరాణి,పోలవరం డిఎస్పీ లతాకుమారి, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను దుశ్శాలువా, పూలమాల, మెమెంటోలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు. డి ఆర్ ఓ ఏ .వి. ఎస్ .ఎస్. మూర్తి, జిల్లా పరిషత్ సీఈఓ కె. రవికుమార్, ఎన్జీఓ నాయకులూ, ప్రభృతులు పాల్గొన్నారు.

ఉండి: మహిళలకు కూడా సమాన హక్కు కల్పించిన ఏకైక నాయకుడు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని డీసీసీబీ చైర్మన్ రాజు అన్నారు. 110వ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఉండి వైసీపీ సీనియర్ నాయకుడు గుండా బత్తుల సుబ్బారావు నివాసం వద్ద బుధవారం మహిళా దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆకివీడు సీఐ గీతా రామకృష్ణ, ఉండి వెటర్నరీ డాక్టర్ ప్రియాంక రాబర్ట్, ప్రజా ప్రతినిధులు, జానపద సృజనాత్మక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గుల్లిపల్లి అచ్చారావు, సురవరపు వెంకటాచార్యులు, కమతం బెనర్జీ, అల్లూరి వెంకట్రాజు, గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ, అంగర రాంబాబు, రాయి సతీష్, పాటూరి దొరబాబు, పెద్దపాటి వీరప్ప, తోట రాము, ఇల్లాపు అప్పాజీ, ఆకుల పైడిరాజు, వాసుపల్లి విజయ్ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: మహిళలంతా అన్ని రంగాలలో ముందుండాలని మహిళా సమాఖ్య నాయకురాలు జమ్మి వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మంగపతి దేవి పేట, కనకాద్రి పురం గ్రామలలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. తేలే.సూరమ్మ, పి. పేరమ్మ, తేలే.కుమారి, పి. బంగారమ్మ,తేలే. సీత, తేలే. చిలక, కుసుమ కోటేశ్వరి, కనకద్రిపురం గ్రామ మహిళలు వామిశెట్టి.సత్య దుర్గ, తొంట. సుజాత, మోటూరి. నాగదుర్గ, దుగ్గిరాల భవాని, కందెల్లి రమణ పాల్గొన్నారు.

ఏలూరు: సమాజ ప్రగతిలో మహిళలు పాత్ర అత్యంత ప్రశంసనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి తెలిపారు. బుధవారం ఏలూరు నగర పాలక సంస్థ కార్యాలయ ప్రాంగణం నందు ఏలూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మహిళ పొదుపు సంఘాల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మానసలను మహిళ పొదుపు సంఘ సభ్యులు సత్కరించారు. జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి .ఇమాన్యుల్ నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, జిల్లా మెప్మా ఏవో బి. రజినీకాంత్, డి ఇ లు బి. ఝాన్సీ రాణి, కే సుధాకర్, డిఎంసిసిహెచ్ మహాలక్ష్మి, ఏలూరు నగరపాలక సంస్థ టిఎంసి పి నాగమణి, సిఓలు ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళా కార్మికులు సాధికారత దిశగా పయనించాలని సమాజాన్ని తీర్చిదిద్దాలని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం భీమవరంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మస్తర్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆకల రాము, బి.సత్యనారాయణ, ఆదినారాయణ, దుర్గారావు, నీలాపు శ్రీను తదితరులు పాల్గొన్నారు. వీఎస్‌కే కళాశాలలో జిల్లా 3వ అదనపు న్యాయమూర్తి శ్రీసత్య, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.వి.రమణ, సీనియర్ న్యాయవాది సత్య విజ్ఞాన దేవి,ఉమా రాణి విజ్ఞాన దేవి, రాధ, గాయత్రి, దివ్యశ్రీ , పారా లీగల్ వాలంటీర్ సుధామ, దుర్గా భవాని, కమల్ రాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఆర్టీసీ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రజా రవాణాధికారి ఎ.వీరయ్యచౌదరి, పర్సనల్ ఆఫీసర్ గీతావాణి, వాణిజ్య విభాగం అధికారి నరసింహమూర్తి, అకౌంట్స్ మేనేజర్ ఎఎస్ రావుడిపో మేనేజర్ గిరిధర్ పాల్గొన్నారు. గాంధీ కస్తూర్బా మహిళా కేంద్రంలో మహాత్మా గాంధీ కేన్సర్ సెంటర్ ట్రస్టీ ఎం.ఆర్.రాజు, రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ డి.నిర్మలజ్యోతి, అల్లూరి సీతారామరాజు సంస్కృతిక కేంద్రం మాజీ అధ్యక్షులు కనుమూరి సత్యనారాయణరాజు, వసుధ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, గాంధీ కస్తూరిబా మహిళా సంఘం కార్యదర్శి వై వర్ధని, మహిళా నాయకులు గంధం శ్రీదేవి, ఎం.ఝాన్సీలక్ష్మి, జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎం.సీతారామ ప్రసాద్, రత్నమాల తదితరులు పాల్గొన్నారు. డీఎన్నార్ న్యాయ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.రఘురామ్, అధ్యాపకులు చెల్లబోయిన రంగారావు, ఎం.చిత్రబాను, పి.అమూల్యరావు పాల్గొన్నారు.

ఉండి: మహిళలను గౌరవించాలని జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ మహంకాళి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఉండి ప్రధాన కూడలిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు అధ్యక్షతన ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాయల వీర వెంకట సత్యనారాయణ(కుప్పనపూడి బుజ్జి) ఆర్థిక సహాయంతో పేద మహిళలకు చీరల, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి కనకదుర్గ మహంకాళి, ఉండి సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉండి నియోజకవర్గ వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మహంకాళి, ఉండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడబాల శ్రీనివాసరావు, ఆకుల బుజ్జి, తదితరులు పాల్గొని కుప్పనపూడి బుజ్జిని ప్రశంసించారు. మహిళలు, స్థానిక పురుషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతి

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-చాట్రాయి: అంబేద్కర్ కలల కన్న సమాజాన్ని నిర్మించాలంటే గిరిజనులంతా చదువుకోవాలని కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని రాజ్యాంగంలో మీకోసం రచించబడిన అనేక అంశాలను ఇంకా మీరు సద్వినియోగంచేసుకోవడం లేదని టీడీపీ నూజివీడు నియోజకవర్గ యువ నాయకులు పర్వతనేని గంగాధర్ గుర్తుచేశారు. చాట్రాయి మండలం పోతనపల్లిలో గ్రామ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా హెరాళీ ,అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని పర్వతనేని గంగాధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. గిరిజన మహిళలు వందలాది మంది హాజరయ్యారు. టీడిపి చాట్రాయి మండల అధ్యక్షులు మరిడిచిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో గిరిజన మహిళలకు సాంప్రదాయ బద్ధంగా పసుపు కుంకుమతో చీరలు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు కృష్ణ మిల్క్ యూనియన్ డైరెక్టర్ రామచంద్ర రావు, పుచ్చకాయల నోబుల్ రెడ్డి, అత్తులూరి శ్రీనివాస్, వెల్దినాగేశ్వరరావు, వెల్దిరాజారావు, పోతనపల్లి మాజీసర్పంచ్, సీనియర్ నాయకురాలు మందలపు జయప్రద, రైతు మహిళా జిల్లా కార్యదర్శి మాదాసు చంద్రకళ, ఊట్ల ధనలక్ష్మి పోతనపల్లి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుట్టాయిగూడెం: మహిళా సాధికారత వల్ల దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పియువిఎస్ మనేంద్రరావు సూచన మేరకు వైస్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా సాధికారికతా విభాగం కో-ఆర్డినేటర్, చరిత్ర ఉపన్యాసకురాలు పరిమి శ్రీలక్ష్మి , అధ్యాపకులు భాగ్యలక్ష్మి, శ్రీను,రవి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పోడూరు: మండలంలోని కవిటంలో పరకాల ట్రస్టు, మహిళా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం వ్యవస్థాపకురాలు గోపరాజు సీతాదేవి సంస్మరణార్థం స్థానిక మహిళా సంఘము భవనంలో గర్భిణీలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు, పౌష్టికాహారం, బెడ్ షీట్ కిట్ లను అందజేశారు. 104 వాహనం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై నామగిరి, డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి శిబిరంలో పాల్గొన్న గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. గ్రామంలోని కొంతమంది పేద మహిళలకు ,వృద్ధులకు బెడ్ సీట్లు పౌష్టికాహారం అందజేశారు. నెట్ క్రాకర్ ఇండియా సంస్థ సౌజన్యంతో మహిళలకు ఎల్ఈడి బల్బుల తయారీలో నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను, గ్రామ ప్రముఖులను, మహిళా మండలి నాయకురాళ్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. పరకాల ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్, కార్యదర్శి పరకాల రమేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ రాధాంగపాణి, మహిళా మండలి అధ్యక్షురాలు గాదె ముత్యాలమ్మ, ఉపాధ్యక్షురాలు మేడపాటి అరవింద, వెలగల ధనలక్ష్మి, మంద వెంకటరత్నం, మహిళా ఉపాధ్యాయురాలు వేమూరు శారద , హెల్త్ అసిస్టెంట్ అమ్మిరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం టిడిపి పట్టణ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహిళలతో ముఖాముఖి జూమ్ మీటింగు సమావేశం నిర్వహించారు. 70 మంది మహిళలను సన్మానించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి తూటి కుంట రాము, కుక్కల మాధవరావు, తెలుగుదేశం నాయకులుపెనుమర్తి రామకుమార్, నంబూరి రామచంద్ర రాజు, పరిమి సత్తుపండు, చిట్రోజు తాతాజీ, గుమ్మడి ప్రసాద్, మిడత పెంటయ్య, అల్లూరి రామకృష్ణ, షేక్ యాకూబ్, చేను ప్రసాద్, ఆలపాటి రాము, సిరిపల్లి గజ్జలు, దండే గాంధీ, ఎలికెవరప్రసాద్,చిలంకూరి బాబి, నాయుడు శ్రీనివాస్, తోట కృపావరం, వెంపల రాజు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: అంతర్జాతీయ మహాళా దినోత్సవం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయసేవా ధికారి సంస్థ చైర్పర్సన్, జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మీ హాజరయ్యారు. బార్ ప్రెసిడెంట్ టీఎస్ఎన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ బలుసు శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు సీఎస్ఆర్కె లక్ష్మణరావు, మేకా ఈశ్వరరావు, జీఎస్ఆర్ మూర్తి, అచ్యుత శ్రీనివాసరావు, సీహెచ్ రాంబాబు, వై సుగుణ కుమారి, యు ఏసుబాబు, ఎవీవీ భువనేశ్వరీ, ఎం క్రాంతి కుమార్, బి. లతా కుమారి, మాంద్రు వర ప్రసాద్, జువ్వాల బాపూజీ, పిల్లి పెద్దిరాజు, ఇంజమూరి కిషోర్ కుమార్, జి. మణికంఠ, టి. రాము, శ్రీగణ, పాల్గొన్నారు.

ముదినేపల్లి: మహిళలు అన్ని రంగాల్లో పురోగమించాలని ఏ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ స్కూల్ కరస్పాండెంట్ బొర్రా చలమయ్య పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ముదినేపల్లి ఏ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఏడుగురు మహిళలను మెమెంటోలు శాలువాలతో సత్కరించారు. గుడివాడ ఏరియా ఆసుపత్రి అసిస్టెంట్ సివిల్ సర్జన్ చింతపల్లి సుగుణావతి , గుడ్లవల్లేరు డిప్యూటీ తాహసిల్దార్ బి కనకదుర్గ , ముదినేపల్లి ఎస్ బి ఐ మేనేజర్ పి వినీత , గౌతమి రామ శరణ్య , సుధాకుమారి , నాగలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయని కృష్ణకుమారి లను ఘనంగా సత్కరించారు. సైన్స్ ఫెయిర్ విజేతలైన విద్యార్థిని , విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

తణుకు: నేటి సమాజంలో మహిళ పురోగాభివృద్ధి పైన దేశ ప్రగతి ఆదారపడి ఉందని రాష్ట్ర వీవర్స్ మాజీ చైర్మన్, రాష్ట్ర బీసీ నాయకురాలు, సంఘ సంస్కర్త వావిలాల సరళాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మారుతి కాలేజి నందు జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా సరళాదేవి పాల్గొని మాట్లాడారు. కాలేజ్ ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాపకులు నాగేశ్వరరావు, జయ, ఎస్. పద్మావతి,విద్యార్దులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి రాందే లక్ష్మీ సునీత ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సర్పంచ్ లక్ష్మి సునీత, ఎంపీటీసీ సభ్యులు రాయి లక్ష్మి, మనసాల నాగమణి లు పలువురు మహిళలను సన్మానం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బొడ్డు రవిచంద్ర కుమార్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం వేడుకలను మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సోడె భద్రకేళి,పిట్టా జయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సోడె రమాదేవి పాల్గొన్నారు. సీపీఐ మండల కార్యదర్శి బాడిస రాము, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కౌన్సిల్ సభ్యులు సోడె సత్తిబాబు, మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు సోడే చిన్నమ్మి, కంగాల రమాదేవి, సరియం విమల, వంగపండు తులసి తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కులు కావాలని పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహిళా నర్సింగ్ ఆర్డర్లీ నాగమణి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పిప్పర పి. హెచ్.సి లో ఆరోగ్య సిబ్బంది కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం నాగమణికి శాలువా కప్పి సన్మానించారు. స్టాఫ్ నర్స్ మేరి జోన్స్, ఫార్మసిస్ట్ పి.నాగమణి,హెల్త్ విజిటర్స్ సుబ్బలక్ష్మి,లీలావతి, ఎం ఎల్ హెచ్ పి ప్రేమ జ్యోతి,మణి,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు: సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు నియోజకవర్గస్థాయి టిడిపి ఆధ్వర్యంలో ఆకివీడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. టిడిపి మహిళా నాయకురాలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు: మహిళలకు రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని రెడ్ క్రాస్ కార్యదర్శి బి బెన్నీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏలూరు రెడ్ క్రాస్ భవనంలో పలువురు సీనియర్ మహిళ సిబ్బందిని రెడ్ క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రెడ్ క్రాస్ కార్యదర్శి బి. బెన్నీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ఎస్ఆర్కె వరప్రసాదరావు, రేపూరి శివప్రసాద్, కడియాల కృష్ణారావు, బి. చిరంజీవి రావు, వై డెబోరా జి.జ్ఞానవేని, ఏ ప్రియాంక, సిహెచ్ అనూష తదితరులు పాల్గొన్నారు.

తణుకు: మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకుపోతున్న ఇంకా వివక్షకు గురవుతున్నారని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వంక వసుంధర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్య భవన్ భూపతిరాజు సుబ్బరాజు మీటింగ్ హాలు నందు మహిళా సాధికారత-అవరోధాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు సావారపు దేవీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నారాయణ జూనియర్ కళాశాల టీచర్ ఎ.దుర్గా భవానీ, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.అప్పలస్వామి,శ్రామిక మహిళా ఫోరం నాయకులు ఎస్.ధనలక్ష్మి,పసుపులేటి దానమ్మ, పిండి సత్యవతి, వలవల అరుణకుమారి, దశక రామలక్ష్మి, కవల కృష్ణవేణి,మేకా వెంకటలక్ష్మి తదితరులు మాట్లాడారు. అనంతరం స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వంక వసుంధర, టీచర్ ఎ.దుర్గా భవాని, మహిళా నాయకురాలు ఎస్. ధనలక్ష్మి లను ఘనంగా సత్కరించారు.

ముసునూరు: శతాబ్దాల నుండి మహిళలు అణిచి వేత,వివక్షతకోనసాగించడానికి ఏకైక కారణం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడమేనని రాష్ట్ర మానవ హక్కుల అధ్యక్షరాలు లింగాల సౌజన్య అన్నారు. బుధవారం మండలంలోని ముసునూరు ప్రేరణాలయంనందు అందర్జాతీయమహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్,ఎంపిపి కృష్ణ కుమారి సుబ్బారావు, ఎంపిటిసిలు, సర్పంచ్లు, ప్రేరణాలయ సిస్టర్లు పాల్గొన్నారు.

కాళ్ల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం యూ.టి.ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీమతి. అనూరాధ అధ్యక్షతన కోపల్లె హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వెంకటరమణ ముఖ్యాతిధిగా పాల్గొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన మహిళలు పి.శిరీష విశ్వనాథరాజు, బి.రామ మహేశ్వరి, బి.జయ సింధు, మర్తమ్మ, వి.అనురాధ, ఏ.జ్యోతి, డి.ప్రసన్నభారతి, సి.ఎచ్. సుజాత, జి.స్వర్ణలత, ఎం.దివ్యశ్రీ, డి.రాజకుమారి, టి.జ్యోతి, డి.మేరీ, ఆర్.శాంత కుమారి తదితరులను డీఈఓ రమణ సత్కరించారు.

అగ్ని బాధితులకు సీపీఐ సహాయం

విశాలాంధ్ర-వేలేరుపాడు: అగ్ని ప్రమాదం వలన సర్వం కోల్పోయిన కన్నాయిగుట్ట గ్రామ బాధితులకు బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో సహాయం అందించారు. జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కొండేటి బేబీలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండు వేల రూపాయలు నగదును 27 కుటుంబాలకు అందజేశారు. కోలుకోలేని నష్టం వాటిల్లిందని ప్రతి కుటుంబం ధైర్యంగా ఉండి యధావిధిగా జీవన విధానం కోసం ముందుకు సాగాలని సూచించారు. ప్రతి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం ఆదుకోవాలి : ఊహించని అగ్ని ప్రమాదం వలన సర్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం అన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ముంపు సాకుతో వారిని వదిలేయకుండా జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో ఆలోచించి సహాయం అందించాలన్నారు.స్థానిక ఆధారాలు అయిన ఆధార్ కార్డ్, రేషన్ కార్డుతో పాటు కొంతమంది విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్స్ కాలిపోయినందున తక్షణమే వరకు అవి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు మండల కార్యదర్శి బాడిస రాము, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య, శాఖ కార్యదర్శి కారం బొజ్జి, మహిళా సమాఖ్య నాయకులు సొడె రమాదేవి, కరటం సీతామహాలక్ష్మి, పిట్ట జయ, బాడిస అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉపాధి హామీ పథకంలో అవకతవకలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఉంగుటూరు మండలం వెల్లమెల్లి గ్రామంలో ఉపాధి కూలీల ఇంటింటికి తిరిగి ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులు, వారి సమస్యలు అడిగి తీసుకోవడం జరిగింది. అనంతరం చిన్న ఆంజయ్య అధ్యక్షతన జరిగిన మండల సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు గత రెండు నెలల నుండి వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేతలు ప్రసాద్, అశోక్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు

విశాలాంధ్ర-ఏలూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా 15 మంది విద్యార్థినులు చదివించటమే లక్ష్యంగా బుధవారం స్థానిక ఎస్ వీఆర్ కె డిగ్రీ కళాశాలలో పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ చదువుకుంటున్న కొంత మంది పేద మహిళా విద్యార్థులకు మదర్ థెరిస్సా వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ దినేష్ సూర్య కళాశాల ఫీజులను చెల్లించారు. రంజిత్, మదర్ థెరీసా వెల్ఫేర్ సొసైటీ అడిషనల్ డైరెక్టర్ పొలిమేర కిరణ్ పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే మహిళలకు పెద్దపీట: గీత

విశాలాంధ్ర-కాకినాడ: దేశ చరిత్రలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత, గౌరవం దక్కిందని కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తీసుకుంటోన్న నిర్ణయాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, కౌడ ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, పార్టీ నగరాధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్ కేక్ కట్ చేసి మహిళలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మహిళా సంక్షేమంతోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందనే లక్ష్యంతో సీఎం జగన్ అన్నింటా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కాకినాడసిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా మహిళలకు సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎంపీ, కౌడ ఛైర్పర్సన్, కాకినాడ నగరాధ్యక్షురాలితో పాటు ఇటీవల గవర్నర్ కోటాలో కూడా మహిళనే ఎంపిక చేయడం మహిళల పట్ల సీఎం జగన్ చూపిస్తోన్న గౌరవానికి, అభిమానానికి నిదర్శనమన్నారు. మహిళలు వైఎస్సార్ కాంగ్రెస్పార్టీకి అన్ని విధాలా అండగా నిలవాలని ఎమ్మెల్యే ద్వారంపూడి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మహిళలందరికీ స్వీట్లు పంచారు. మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, సూపర్బజార్ డైరెక్టర్ వరిపల్లి కృష్ణవేణి, మాజీ కార్పొరేటర్లు నల్లబెల్లి సుజాత, గోడి సత్యవతి, తెహరాఖాతూన్, మహిళానాయకులు కృష్ణప్రియ, మెర్ల వరలక్ష్మి, పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు, వేడుకల్లో పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-పెదపూడి: అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి గ్రామంలో మంగళవారం అర్థరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా వర్తించే అన్ని సౌకర్యాలు, పథకాలు వెంటనే అందించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం వైస్సార్సీపీ. నాయకులు సమకూర్చిన రూ.30 వేల నగదు, 50 కేజీల బియ్యం, ప్రభుత్వ పరంగా మరో 30కేజీల బియ్యాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కేరా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి . దుర్గాప్రసాద్, బీసీ సెల్ మండల కన్వీనర్ పప్పు, సింహాచలం, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, గ్రామ కన్వీనర్ మీసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.70 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-ఉండి: సర్పంచ్ గా గెలుపొందిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎస్ ఆర్ పి అగ్రహారం గ్రామంలో సుమారు రూ.70 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎస్ ఆర్ పి అగ్రహారం సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కనకదుర్గ వెంకటాచార్యులు మాట్లాడుతూ ఇన్చార్జ్ డిసిసిబి చైర్మన్ పి విఎల్ నరసింహరాజు సహాయ సహకారాలతో బీసీ, ఎస్ సి కాలనీలో 14 గ్రావెల్ రోడ్లు నిర్మాణం, మెయిన్ విలేజ్ లో మూడు గ్రావిల్ రోడ్లు రెండు రేవులు నిర్మాణం, చెరువుగట్టుపాలెం లో మూడు గ్రావెల్ రోడ్లు నిర్మాణం చేపట్టమన్నారు. అభివృద్ధి పనులు చేయడానికి మాకు మా ఇన్చార్జి సహాయ సహకారాలు ఉన్నందున మా ప్రజాప్రతినిధులు మాకు సహకరించడం వలనే సాధ్యమైందని వారు తెలిపారు. అభివృద్ధికి సహకరించిన వారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఆకుమర్తి రామారావు పుట్టినరోజు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఆపదలో ఉన్న పేదవారిని ఆదుకోవడంలో నారా లోకే సేవా సమితి అధ్యక్షులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి రామారావు ముందుంటారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు .బుధవారం ఆకుమర్తి రామారావు పుట్టినరోజు వేడుకలు ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు, కౌన్సిలర్ లు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు,పెనుమర్తి రామ కుమార్,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి. బొబ్బర రాజ్ పాల్ కుమార్, చెరుకూరి శ్రీధర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి. కుక్కల మాధవరావు,మిషన్ హెూప్ సేవా సంస్థ అధ్యక్షులు. సొంగా రోషన్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు కరటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి,మహిళా నాయకురాలు , టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పగడం సౌభాగ్యవతి, కోటగిరి ప్రమీల ,ఇంద్రాణి, తెలుగు మహిళా అధ్యక్షురాలు దండే పద్మ, మాజీ గ్రంథాలయ చైర్మన్ కాసగాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.